దీపం వెలిగించు

(I వ పేజీ తరువాయి)

మీరు డబ్బుఖర్చుపెట్టి నాకంటు మంచి సంబంధం తెస్తారా అని!"

"అంటే నీఉద్దేశ్యం మా అంత దరిద్రులు—కనీసం చెల్లెలికి పెళ్ళిగూడా చేయలేనివారు ఇంకా వుండరనా!" అన్నారు మొఖానికి గంటుపెట్టుకుంటూ

"అదిగాదన్నయ్యా! చదువుకు మహా అయితే అయిదువందలయ్యేను...నెయ్యి ఉయ్యేను.....ఆకాస్తకే మీరు మొఖా మొఖాలు చూచుకుంటున్నారే...అంతకు ఎనిమిదో ఏడోనెల్లు ఖర్చుపెట్టి నాకు పెళ్ళిచేస్తారని నేనెలా అనుకుంటాను!" విసుడుగా లేచినిలబడింది—తన పరుగే ప్రయత్నాన్నంతటినీ కాచివడబోసినట్లుగావున్నది అమెకంఠం

రాధమాటలకు శేఖరం, శెషు, ఆనకీ కూడా అవాక్కయి నిలబడిపోయారు.

రాధను ఆవిధంగా ఆమె ఎన్నడూ ఇంతవరకు చూడనేలేదు. విచిత్రంగా, భయంగా రాధనుచూస్తూనే కన్నార్పటం గూడా మర్చిపోయి నిలబడిపోయింది అమె.

శేఖరం తీవ్రంగా ఒక్కసారి రాధ మొఖంలోకిచూచి బయటకు వచ్చేశారు. ఇక తనూ అక్కడవుండటం అనవసరం అన్నట్లుగా శేషూ బయటకు వచ్చేశాడు.

కొద్ది నిముషాల తరువాత ఆనకి కోలుకొని, "తప్పుగదమ్మా...అలాఅన వచ్చా పెద్దవాళ్ళను!" అన్నది అనునయంగా—కంఠం పెద్దవాళ్ళు చిన్న వాళ్ళను కోప్పడుతున్నట్లే వున్నది.

రాధ అన్నిన లేచింది: "పదినా! నీకూ పెద్దన్నయ్యకూ వయస్సు వచ్చిందన్నమాటే గానీ ఈ ప్రపంచంలోఎలా బ్రతకాలో నీవరంతయినా నేర్చుకోలేక పోయారు...మీరిలాగే మాట్లాడుతూం డండి... మత్తుగా పడివుండండి... ఇలాగే చూస్తూండండి... నేను చెబుతున్నాను గదా... మీదుగాని మీపిల్లలు గానీ చేతిలో చిల్లిగవ్వలేక ఆహారిస్తారు... ఇంకా నాలుగేళ్ళల్లో చిప్పలు చేతవట్టుకొని రోడ్డుమీద అడుక్కుతిం టుంటారు... ఏం... వాళ్ళకేం రోగమొచ్చిందని... యిద్దరూ ఇంతింత సంపాదించుకుంటున్నారే— బోడి ఈ కొంపలో బాగంకావాలని రావాలా... వాళ్ళకు అప్పులు చేసిపెట్టడానికి. పెట్టేదాకీ చేసిం దానికీ ఆ మాత్రం వాళ్ళ భాగాలు వదులుకొని కృతజ్ఞత చెప్పుకు లేకపోయారా... అన్నయ్య సంపాదించిందంతా వాళ్ళకే ఊడ్చి పెట్టాడని తెలియదా!... చేస్తున్న అచుడి ఉద్యోగం నుండి గూడా 2 సంవత్సరాలలో రిటయిరయి పోతున్నాడని తెలియదా!... ఆయనకు చేతికి అంది వచ్చిన కొడుకు లేడని తెలియదా... ఉన్న ఆ చెలెడు వెధవా ఇంకా అయిదు క్లాసయిన దాట లేదని తెలియదా...ఆయనకు యిద్దరు ఆడ పిల్లలు వున్నారని—అప్పుడే పెద్దది పెద్దమనిషయి ఆయన గుండెలమీద కుంపటిలా కూర్చున్నదని తెలియదా... చెప్పు పదినా! తమని ఈ స్థితిలోకి తీసుకువచ్చిన ఆయనకు ఆ మాత్రం సాయంచేయలేరా వాళ్ళు...అంతదాకా ఎందుకు... నా విషయంలో ఆయన కున్న బాధ్యత వాళ్ళకూ వున్నదనే జ్ఞానం వాళ్ళకేమాత్రం లేదా!... చెప్పు!"

ఆనక్కి రాధ తీరుకు కాళ్లు వణుకుతున్నాయి. భయంతో కళ్ళల్లో నీరు గింగిరాలు తిరుగుతున్నాయి...

* * *

మధ్యాహ్నం పన్నెండు గంటలయింది.

అది జూన్ మాసమయినా ఇంకా గుంటూరులో ఎండలు తగ్గనే లేదు. శేఖరం, శేషు వరండాలో మంచంమీద అప్పుడే భోజనం చేసి వచ్చి నడుం వాల్చారు. చదువుకి లోవల కూర్చొని పాత పుస్తకాలు తిరగవేస్తూ తండ్రిచేతి వ్రాతతో కనబడ్డ కాగితాల్ని ఆయన్ను గుర్తుకు తెచ్చుకుంటూ చదువుతున్నాడు.

ఉదయాన అన్నలతో మాటామాటా అనుకొని బయటకు వెళ్ళిన రాధ ఇంకా ఇంటికి తిరిగి రాలేదు. ఆనకి భోజనం చేయకుండా రాధకోసం ఎదురుచూస్తూ వరండా మండిగం దగ్గర నడుం వాల్చింది.

పోస్టుమాన్ ఒక కవరుపడేసి వెళ్ళాడు. రాణి రాసింది శేఖరానికి. వరండా ఓచిచ రకుచెళ్ళి కవరుచించి శేఖరం చదువుకో సాగాడు.

"శ్రీవారికి,

కులాసా. మీ ఆస్తి విషయాలు తేలినయ్యా. వెంటనే సెటిల్ చేసుకురాగలరు. ఇంట్లో భాగానికి మీరు అంగీకరించవద్దు. ఇప్పుడానాకు అనిపిస్తున్నది. అచుడికోంపలో రెండుగదులు మనకు ఎందుకూ పనికిరావు. పేరంపెట్టేనీపచ్చిన డబ్బులో మీ వంతు తీసుకొని మీరు వచ్చేయండి. మీ అన్నయ్యకాదూ గూడదు ఆ మహాతల్లికి చెళ్ళికితియ్యు పద్దా అని పేచీపెడితే ఓఅయిగొందలు పెయ్యి వాళ్ళచెవాసపారేసి—రారారం చెప్పేసివచ్చేయండి.

మీ డబ్బువిషయంలోగాని, అయింటి విషయంలోగాని, యింతకుమించి మరే వ్యక్తి" సలహాలు మీద వినిపించుకో వద్దు!

ఇట్లు
మీరాణి."

శేఖరం రెండుపార్లు చదువుకున్నాడు ఆ ఉత్తరాన్ని. ఇంతకు ముందు ఏం పీయాలో నిర్ణయించుకున్నాడు.

తను మొదట్లో భాగమే తీసుకుందా మనుకున్నాడు. కాని శేషు అమ్మకం వైపే మొగ్గారు. ఇప్పుడు రమణి గూడా అదే అన్నది...ఇంకేం... సరి!

శేషు లేచివస్తూ "పదిన రాసిందా?" అన్నాడు.

"అవును!"

"ఏమంటుందేం?"

"మీరిద్దరూ ఏన్నుమా ఒక పార్టీదే గదా... ఇల్లు అమ్మకానికే పెట్టమం టుంది!"

"తెలివైనవాడెవడైనా అదే అంటాడు!" అంటూనే మరో రెండు గులు ముందుకువేసి, "అట్లాసినిమాకని బయటకు వెడ్దాంపద...అన్నీవివరంగా మాట్లాడుకుందాం... అంటూ బ్రోకర్ దగ్గరకువెళ్ళి మాట్లాడివద్దాం...అసలు ఎంత పలుకుతుందంటాడో కనుక్కో వాలిగదా!"

శేఖరం, "పద" అన్నాడు.

లోపలికి వచ్చి గుడ్డలు మార్చుకొని వరండా మెట్లు దిగుతుండగా విరిగి పోయిన గేటు నెట్టుకుంటూ రాధ ఎదురు వచ్చింది.

"ఇప్పటిదాకా ఎక్కడికి వెళ్ళావే... పదిన సికోసరం లోఖనం చేయకుండా కూర్చుంటేను!" అన్నాడు శేఖరం కాస్త పెద్దిరికం పలకబోస్తూ.

"ఎక్కడికేకున్నది... ఒకటి అనుకున్న తరువాత అది అయిందాకా వదలగూడదు...కాలేజీకి వెళ్ళి అప్లికేషన్ తెచ్చుకుంటున్నాను!" అన్నది—తలఎగర వేస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

శేఖరం కదలకుండా నిలబడి లోపలికి వెళుతున్నరాధనేచూస్తూ వుండిపోయాడు

శేషు, "నడు!" అన్నాడు అడుగు ముందుకు వేస్తూ.

శేఖరంకు రాధ తనతో చాలా నిర్లక్ష్యంగా మాట్లాడినట్టనిపించగా తళ్ళు ఎర్రబడినయి. "దీనికి బాగా పొగరెక్కింది" అనుకున్నాడు ముందుకు అడుగువేస్తూ.

పదడుగులు వేసింతరువాత శేషు అన్నాడు కసిగా: "నాకుగొప్ప ఆలోచన వచ్చింది...దాని చదువును ఎలా గంగలో కలిపాలో నాకు తెలుసు!"

శేఖరం ఆగగా. ఆత్రంగా తమ్ముడి మొఖంలోకి చూచాడు.

"చెప్పు!"

"అయితే కొద్దిగా పెట్టుబడి పెట్టక తప్పదు!"

"అంటే!"

"దానికి మొదటి ఉరం తీరంకట్టి కాలేజీలో తేరుద్దాం!" అన్నాడు లొటుగా నవ్వి.

"కాలేజీలో జేరిం తరువాత మనం చేసేదే వున్నది ఇంక!" అన్నాడు.—నీరసించిపోతూ—డబ్బు కట్టగూడదనేదే గదా తమ ధ్యేయం!

శేషు పెద్దగానవ్వాడు..."నీవుచాలా కాలంక్రితం కాలేజీ వదిలావు...కానీ నేను...నిన్న గాక మొన్న...అక్కడి సంగతులు నాకు బాగా తెలుసు!"

"వివరంగా చెప్పు!" అన్నాడు సస్పెన్స్ భరించలేనట్లుగా శేఖరం.

"పెద్దన్నయ్య చాలా పెప్పిటిట్... దాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేయడమే మనం చేయవలసింది!"

"ఎలా!"

శేషు నవ్వుతూ, అది కాలేజీలోజేరిన వదిహేను రోజులకు— ఓ శ్రేయోభిలాషి— మీ అమ్మాయి అడ్డమయిన తిరుగుళ్ళు తిరుగుతున్నది బాబోయ్— అంటూ అన్నయ్యకు ఓ ఉత్తరం రాస్తాడు... ఆ పైన అన్నయ్య దానికి కాళ్ళు చేతులూ విరగ్గొట్టి వంగనామాలు పెట్టిస్తాడు— దాని చదువుకు...ఇంకా అంతే సంగతులు... మనకు డబ్బు వెడదే వుండదు!

'దేవుడూ! నీవు పుట్టించిన మనుష్యుల్ని నీవే ఎందుకు ఇంత హీరంగా తయారుచేస్తావో' అన్నట్లుగా ఓ పేడు తెలియని పిట్ట వాళ్ళ మీదగా అరుచుకుంటూ వెళ్ళిపోయింది.

సూర్యుడు చండ ప్రచండుడై వెరిగి పోతున్నాడు— మనుష్యుల్ని కాల్చుకు తింటున్నట్లుగా!

* * *

ఉదయాన ఎనిమిది గంటలప్పుడు— ఆ పాత పెంకుటింట్లో అందరూ ఏదో ప మా వే శం జరుపుతున్నట్లుగా కూర్చున్నారు. రాధ తలుపువైనకగా కూర్చున్నది. ఆనకి వంటఇంట్లో ఓ గంటలో ప్రయాణమవ్వబోతున్న మరుదులిద్దరికీ పలహారం తయారుచేస్తున్నది.

బొట్లో వేసవెట్టుక్రింద పొట్టుపొయ్యి నీళ్ళను మరిగిస్తూ పొగలు గక్కుతోంది.

క్రితంరోజు మధ్యాహ్నం శేఖరం శేషు బ్రోకర్ దగ్గరకు వెళ్ళినప్పుడు వాళ్ళకు కాస్త నిరుత్సాహమే కలిగింది ఏమప్పయివేలో చెప్తుందనుకున్న ఇల్లు ఇరవై వేల కంటే వలకడన్నప్పుడు ఏంచేయాలా అన్నట్లుగా దిక్కులు చూచారు అన్నదమ్ములిద్దరూ. దేనికైనా మంచి బేరంకావాలంటే బేరం వచ్చే టంత వరకూ మనమే ఆగాలి!

అందుకే పెద్దన్నయ్యతో అన్నారు —ఎవరైనా ఏమైనా అనుకోని—మరో కరికోసరం తాము నష్టపోకక్కరలేద న్నట్లుగా—"ఏందుకన్నయ్య ఈఉప్పు చవురు రాలే కొంపలో భాగాలంటూ పెట్టుకు కూర్చోవడం ... అమ్మేసి వచ్చిన అమూడు రూపాయిల్ని తలా ఒకటి తీసుకుందే సరిపోతుంది!" అని

చలపతి వాళ్ళమాటతీరుకు మాట్లాడ లేకపోయారు. తమతాతల కాలంనుండి వస్తున్న అయిల్లు యీనాడు తమ చేతుల్లోనుంచి అలా జారిపోవడం చాలాబాధ కలిగించింది. ఆయనకు. గుండెలుబరు వెక్కినాయి.

దిగులుగా ఒక్కసారి పైకప్పువంక చూచి "సరే అందరూ అలాఅన్నప్పుడు నేనొక్కణ్ణే కాదని చేయగలిగిందే మున్నది...అలాగే చేద్దాం!" అన్నాడు.

"బేరాలేమైనా వస్తే మాకు ఉత్తరం రాస్తేవస్తాం...సెటిల్ చేసుకోవచ్చు!"

'బేరం చేయటానికి గూడా తనకు స్వాతంత్ర్యం లేదన్నమాట!' అనుకున్నాడు అయన పెదాలమీద చిరునవ్వును చిందించుకుంటూ.

ఆయన నిండు కుండ!

"తప్పకుండా!" అన్నాడు లేచిబుజం మీద కండువా సర్దుకుంటూ... వాడ్డి వైపుకు వెళ్ళి అక్కడ పడిపోతున్న దడిని బాగు చేద్దామన్నట్లుగా అడుగులు వేయబోయి— ఇంకా దానిని బాగుచేయడం దేనికి అన్నట్లుగా అక్కడే నిల్చుండి పోయాడు.

టిఫెన్లు వచ్చినయి. అందరూతిన్నారు స్నానాలయినాయి. ప్రయాణమయ్యారు అన్నదమ్ము లిద్దరూ.

రాధ తలుపు దగ్గరే తచ్చట్లాడుతోంది.

శేఖరం శేషుకావాలనే రాధను తప్పుకు తిరుగుతున్నారు. రాధ ఎక్కడ డబ్బు కావాలంటుందో అనే భయం ఒకటి...తాను చేద్దామనుకున్న తప్పుడు పనికి హృదయంలో మారుమూల కొట్టుకుంటున్న గిల్టీ కాన్షస్... అయినా డబ్బు ఎక్కడ ఇవ్వవల్సి వస్తుందో అనే భయమే దాన్ని దామినేట్ చేసింది.

మొదటి బెరం ఫీలంటే కడతారు. ఆ ఫీజులోపాటే పుస్తకాలు కొనుక్కోవాలి ఓ అయిదు వందలు యిమ్మంటుంది. రోజూ కాలేజీకి వెళ్ళవల్సిం దాన్ని...ఓ మంచి ఓణీ ముక్కయినా లేకపోతే ఎలా గంటుంది... కాళ్ళకు చెప్పులంటుంది ... రానుకోవటానికి పొదరంటుంది... ఎక్కణ్ణించి తేవాలి వీటన్నిటికీ డబ్బు!

అసలు ఇలాంటి పెటకాన్ని పెట్టిన పెద్దన్నయ్యా కోపంగా వున్నాడి వాళ్ళిద్దరికీ గొంతువరకు.

చేతిలోకి సూట్కేసు తీసుకున్నాడు శేఖరం.

కూలింగ్ గ్లాసెస్ మొక్కాచివర్లకు తుడుచుకుంటూ. "సరే! వెళ్ళివస్తాం... అన్నయ్యా!" అన్నారు శేషు.

రాధ తలుపు పక్కనుంచి ముందుకు వచ్చింది—నా చదువు సంగతి ఏం చేశారు అన్నటుగా వున్నది రాధచూపు.

ఒక్కక్షణం తడబడ్డాడు శేఖరం.

"ఏలే రాధా! అలాగేచేయ్...కాలేజీలోచేరు...ఫీజెంతకట్టాలో కనుక్కుంటాస్తే నేనూ రేపూ చెరికాస్తా నంపిస్తాం...ఇక పుస్తకాలంటావా ఎవరి దగ్గరైనా సెకండ్‌హ్యాండ్‌వి దొరుకువయ్యేమో ప్రయత్నించు...అన్నయ్యకు తెలిసిన పిల్లలుగూడా చాలామంది వుండి వుంటారుగదా...అహా!...లేదుఅంటే ఒక నెలరోజుల్లో వాటికి సర్దుకాం అనుకో..." అన్నాడు—అతనికెలాగూ తెలుసు తమ స్వంత చెల్లెలి చదువు పది రోజుల్లో ఎ లా గూ పుటుక్కున తెగిపోతుందని

చలపతి ఏమీ మాట్లాడలేదు. ఆనకి మౌనంగా చూస్తూవుండి పోయింది.

"వస్తాంటావ్...సరేనా!" అన్నాడు రెట్టిస్తున్నట్లుగా— తనదాతృత్వానికి లాసే మురిసిపోతున్నట్లుగా శేఖరం.

రాధ చిన్నగా నవ్వింది.

తలఊపుతూ, "అలాగే కాలేజీలో జేరతాను—మీరు డబ్బుసంపినా సంపక పోయినా...పుస్తకాలు కొనిపెట్టక పోయినా కాలేజీలో జేరుతాననేమాట ఖాయం... అన్నయ్యలు గదాఅని కాలేజీలో జేరుతాను అని నోరుతెరచి అడిగాను...కాని మొఖామొఖాలు చూచుకున్నారు.

ఏలో వారాలు కుదిర్చినట్టుగా నాలుగు నెలలు అ క్కడ నా నాలుగు నెలలు ఇక్కడా అన్నట్టుగా మాట్లాడారు... ఒకటి మాత్రం గుర్తుంచుకోండి...మీ వివయాల్లో అన్నయ్య పదినలుకూడా ఇలాగే మొఖామొఖాలు చూసుకుంటే ఈనాటి మీస్థానం ఏమిటో ఒక్కక్షణం ఆలోచించుకోండి...చిన్నదాన్ని మళ్ళీ మళ్ళీ ఇలా అంటున్నానని మీ మనస్సు కష్టపెట్టుకోవద్దు... ఇల్లు అమ్మకా మంటున్నారు...బాగానే వుంది—కాని నలుగురు పిల్లలలో ఓ సంవత్సరం లోగా రిటయిరవ్వబోతున్న అన్నయ్య ఎక్కడ వుంటాడో మీరేమైనా ఆలోచించారా...వాళ్ళుమనల్నితల్లిదండ్రుల్లా చూదారు...మనకూ వాళ్ళను తల్లిదండ్రుల్లాగా చూచుకునే బాధ్యత లేదంటారా?...లేదని మీ రొక్కసారి అనండి...చస్తే ఇక ఇంటి విషయం గూడా ఎత్తను...మీ మనస్సుల్ని పీడించే నా కాలేజీ చదువుకోసరం మీ నుండి ఒక్కపైసాగూడా తీసుకోవటం నాకిష్టంలేదు... ఒకచేతితీసుకున్నానాకా చదువుపంటబట్టదు...అందుకే నిన్ననే స్నేహితులద్వారా రెండుమూడుట్యూషనులు ఏర్పర్చుకున్నాను... అది నాకు చాలు...నా చదువుపుచాలు...నా పుస్తకాలకు చాలు... అనవసరంగా నాకేదో డబ్బుపంపాల్సివస్తుందని మీమనస్సులు పాడుచేసుకోబోకండి... కాని నాది ఒక్కటే కోరిక... ఇంటిని రెండు భాగాలు చేయండి... యింటికి పెద్ద వాళ్ళయినందుకు చిన్న కృతజ్ఞతగా ఆయనకు సగంయిస్తే ఇంత నీడనిచ్చిన వాళ్ళవుతారుమీరు... మిగతా సగాన్ని మీరు అమ్ముకుంటారో గంగలోకలుపుకుంటారో మీ యిష్టం...కాదూ ఆయనకు ఎక్కువ యివ్వటం మీకిష్టం లేకపోతే ఆయనకు ఎక్కువ ఎంతవచ్చిందో లెక్కకట్టండి ... నేనే మరో రెండు ట్యూషన్లు కుదుర్చుకొని అదీదో నెలకింతని పారేస్తాను" గుండెలు అవేశంతో ఎగిరిఎగిరి పడుతుండగా అని వాళ్ళ మధ్య నుండి పక్క గదిలోని వెళ్ళిపోయింది రాధ!

శృంగార రసానందం

(I వ పేజీ తరువాయి)

భాలన్నీ సామాన్య, అతి సామాన్య జనాన్ని ఉద్దేశించి వ్రాసినవి గాని, వాళ్ళుకూడా అర్థంచేసుకోవాలనే తాపత్రయంతో వ్రాసినవిగాని కాదు. వండితులు, కవులు, రాజులు మాత్రమే ప్రబంధ పాఠకులనవచ్చు. సామాజిక ప్రయోజనాన్ని ప్రబంధాలు ఎంతవరకూ సాధించాయి? రసానందం తప్ప ప్రబంధాలవల్ల ప్రజలకు ఏ విధమైన మేలూ కలగలేదు.

ఈనాడువర్తమానమారింది. రోజురోజుకూ మోజు పెరిగిపోతున్నశృంగారం కావ్యాల్లోంచి గ్రంథాల్లోంచి జారుకుని నవలల్లో కథల్లో, సినిమాల్లో బోటు చేసుకుంటున్నది. అప్పుడు పెద్దపెద్ద సంస్కృత సమాసాలతో ఎవరికీ అర్థం కాకుండా పోయిన శృంగారం ఇప్పుడు లేతలేత మాటలతో, లేలేక భావాలతో సినిమా పాటల్లో ప్రత్యక్షమవుతున్నది. పరితం అక్షరంముక్కకూడారాని మొద్దుపిల్లలకు కూడా అయిదేళ్ళప్పటినుంచే వచ్చి శృంగారం ఒంటబట్టి పోతున్నది, ఇప్పటి సాహిత్యంలో ప్రజల సమస్యలు బారలు, నివారణోపాయాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. అవకాశం దొరికితే చాలు శృంగారాన్ని సింహాసనంమీది కెక్కిస్తున్నారు నేటి కవులు, ప్రజలు కూడా జేజేలు కొడుతున్నారు. చదువు సంస్కారం లేనివాళ్ళు అంతర్యాన్ని అర్థం చేసుకోకుండా, తలలు చేసుకుంటూ బజార్లో పాడుకుంటూ తిరిగే దాక వచ్చింది దాని ప్రభావం.

చెప్పి చెప్పనట్లుంటేనే శృంగారాని కందం. పూర్తిగా విడమర్చి చెబితే దానిలో సొబగు దూసిపోతుంది. అసహ్యం, అశ్లీలం, మిగిలిపోతాయి. కాలేజీల్లో,పార్కుల్లో,థియేటర్స్‌లో, బస్సుల్లో క్లబ్బుల్లో—నిత్యం ఈ శృంగార బ్బాయలు కనిపిస్తూనే ఉంటాయి, అభ్యసవుతున్న సెక్స్ సాహిత్యం, సినిమాల్లోని హావభావ ప్రదర్శనలు, నాయికా నాయకుల అంగ ప్రదర్శనలు యువతరం భావాలను క్రుతిమించేటట్లు చేస్తున్నాయి. తక్కువ సంఖ్యలోనే వస్తున్నా ఆ వచ్చే కొద్దిపాటి ఆధునిక శృంగార కావ్యాలలో కూడా ఈ లక్షణాలు వైదొలగలేదు. "ముఖం నిండా ముద్దులు పెట్టి, పెదవి కరిచి, తక్కున లేచి చెక్కిలి మీటి, చేయివొక్కి "శృంగారాన్ని క్రుతిమింపజేశారు ఒక ఆధునిక కవి. క్రవ్యకావ్యంలో సహింపగల వర్ణనలు దృశ్యరూపంలో కావు చేసుకుంటేనే సాహిత్యస్థాయి దిగజారిపోతున్నది అనిపించేది. "దాటుమాటు సరసంలో హాటుపున్నది. కన్నెతనం పక్కమీద పరచేసా, తనిని తీరలేదే, ఓరోరి పిల్లగాడా" వంటి వందలాది పాటల్లో శృంగారం చిందులు తొక్కుతున్నది. రకరకాల భావాలతో నిండిన శైలులతో సాగిపోయే ఈ పాటల్లో శృంగారం ఎప్పుడో క్రుతిమించిపోయింది. సాహిత్యంలో కనబడని శృంగారాన్నికూడాసృష్టిస్తున్నది ఇటీవలి సినీసంగీతంనినివల్ల తాత్కాలికానందం కలిగినా, పర్యవసానంగా పిల్లల దృష్టి చదువుసంధ్యలుంచుకొని సుఖలాలసత్వం మీదకుమళ్లుతున్నదేమో అనిపిస్తున్నది. వ్యక్తిత్వం కలిగినతరవాత అర్థంచేసుకోవడంలేదు. అంతకుముందే ఆ మహాసముద్రంలో మునిగిపోవడం వేరు.

నేటి సాహిత్యంలో ప్రముఖ స్థానం పొందుతున్న సినిమా సాహిత్యంకూడా ప్రజాశ్రేయస్సుకే ఉపయోగపడాలిగాని ప్రజలను దోచుకునేటట్లు ఉండగూడదు. ఆనందం ఒక్కటే కాదు సాహిత్య పరమావధి. విశ్వశ్రేయస్సుకు వినియోగంకూడాకావాలి అది. సువ్విధంగా వ్యంగ్యంగా ప్రకటించినప్పుడే శృంగారం హృదయ స్పర్శి అవుతుంది. అదే మనసును ఉల్లాసపరచగలిగేది. ఉద్విగ్నత జిజీకంగా ఉండేది, ఉల్లాసం శాశ్వతం కావలసింది.

ధర్మదేవతలు

కె. ఆర్. కె. మోహన్

నగరమంతా ఆందోళనంతో అట్టుడికి పోతోంది. ఆందోళన కారులదాడి. ప్రాణాలులేని బస్సులమీదా, రైళ్ళ మీదా, గవర్నమెంటు ఆఫీసులమీదా కేంద్రీకరింపబడుతుంది. రాజకీయ పక్షాలతో మొదలయ్యేవారి ఆందోళన కార్యక్రమం, వాటిని తగలపెట్టడంతో ముగుస్తున్న సందర్భాలు అనేకం. ఏ రోజు ఏగుంపు ఎక్కడ అల్లరిచేస్తారో, ఏఆఫీసును పరశురాము ప్రీతిచేస్తారో ఎవరూ చెప్పలేకుండాఉన్నారు. అసలు ఆందోళనకారులకే ఒక కార్యక్రమం అంటూలేదు. ఆ పరిణామికి ఏబుద్ధిపుడితే అప్రకారం చేసేవారు. ఊరిలో ఆందోళన ఉధృతంగా ఉండడంతో, ప్రభుత్వం ప్రధానమైన ఆఫీసులపద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసింది. బస్సులను, రైళ్ళనుకూడా రక్షించడానికి తగిన ఏర్పాట్లు చేసింది.

ప్రధానమైన ప్రభుత్వకార్యాలయాల చుట్టూ పోలీసు కావలా ఉండడంలో

ఆందోళనకారులు కార్యరంగాన్ని నగరంలోని పారిశ్రామికమార్చారు. ఆపాత బస్తీలో ఓమారుమూలఉంది ఆ ఆఫీసు. ఆందోళనకారులు వినాదాలు చేసుకుంటూ అటువేపు రాసాగారు. ఆ ఆఫీసులో ఉన్నవీళ్ళంది గట్టిగా పది మందిలేరు. ఉన్నవారిలో సగంపైగా. ఆందోళన పుణ్యమాఅని, సెలవులు పెట్టి వెళ్ళిపోయారు. మిగిలిన వాళ్ళలోకూడా ఒక్క ఇన్‌ఛార్జితప్ప అందరూ ఏదో కారణంగా బయటకు వెళ్ళారు. అసలు ప్రభుత్వ ఆఫీసులంటేనే పని అంతంత మాత్రం. ఆందోళన ధర్మమాఅని నిత్యమూ సెలవులాగానే ఉంది. ఉద్యోగులు ఉన్నా లేకున్నా అడిగేవాళ్ళు లేరు. అడిగినా చెప్పేవాళ్ళు అంతకన్నాలేరు.

ఆ ఆఫీసుకి ఇన్‌ఛార్జి వెంకట్రామయ్య. ఆఫీసులో ఎవరు ఉన్నా లేకున్నా అతనికి కాటికాపలా తప్పదు ఎవ్వరూ లేకపోయినా, వాకిటి కావలి. తుక్కులాగా కూర్చున్నాడు.

దూరాన్నుంచి ఆందోళన కారుల వినాదాలు వినిపిస్తున్నాయి. అవి అంతకంతగా దగ్గరవుతున్నాయి. కలకలం ఎక్కువ అవుతుండడంతో కిటికీలోంచి బయటకు చూశాడు. ఆ గుంపు తన ఆఫీసువైపే వస్తుండడం గమనించాడు. వెంటనేలేచి ఆఫీసుతలుపులూ, కిటికీలూ మూసేశాడు. ఆఫీసులోని ముఖ్యమైన రికార్డులన్నిటినీ ఓచోటజేర్చాడు. అవసరంతా వయసుకి మించిన వేగంతో, యాంత్రికంగాచేసుకుపోతున్నాడు ఒంటరిగా. రికార్డుల రక్షణమీదే అతనిదృష్టి లగ్నమై ఉండడంలో వేరేవిషయమేమీ అతని ధ్యాసలోకి రావడంలేదు.

ఆందోళన కారులు ఆఫీసును సమీపించారు. వారివినాదాలు మిన్నుముట్టాయి. ఆ ఫీసు మీద రాళ్ళవర్షం ప్రారంభం అయింది. అవి తలుపులకి తగిలి పడగళ్ళలాగా చప్పుడు చేస్తున్నాయి. 'తలుపులతెరు' అంటూన్నగొంతులు. తలుపులమీద దడదడా చప్పుడు వినవస్తున్నాయి.

వెంకట్రామయ్య ఈపరిస్థితిని గమనిస్తూనే ఉన్నాడు. ఎంత ఆందోళన పడుతున్నా, సమయస్ఫూర్తిని మాత్రం పోగొట్టుకోలేదు. చేతికి అందిన ముఖ్యమైన పైళ్ళనీ, రికార్డులనూ త్వరత్వరగా. బొడ్డిగోడపైన తీసుకువెళ్ళి, గోడఅవతల పడేశాడు. ఆ గోడ నానుకుని అవతలవైపు, ఏనాటి జాగీరుదార్ గారిదో, ఆలనా పాలనాలేని తోటఉంది. ముఖ్యమైన రికార్డంతా త్వరత్వరగా ఆ తోటలోకి జేరువుతుంది.

కొద్ది నిముషాలలోనే, ఆఫీసు తలుపులు పెళపెళా విరిగిపోయాయి. ఆందోళనకారులు, కోటతలుపులు వగలకొట్టినంత ఉత్సాహంతో 'హెయ్' అని అరుచుకుంటూ ఆఫీసులో ఒక్కుమ్మడి ప్రవేశించారు. కొందరు పడివడిగా బల్లలు కుర్చీలు ఒకదోటికి లాగిగుట్ట చేశారు. మరికొందరు పైళ్ళను లాక్కొచ్చి బరంగా వాటిమీద విసిరేశారు. మరికొందరు అడకుండానే అగ్గిపుల్లల్నిగీసి ఆ కాగితాలమీద వదిలేశారు. అసలే పాతకాగితాలేమో. అగ్గి తగిలీ తగలగానే అంటుకుపోయాయి. లోగిమంటలనిచూసి కేరింతలు కొట్టినట్లుగా, కాగితాలు అంటుకుని బల్లప్పీ, కుర్చీలనీ అంటేంతాయి. అవితలుపుల్నీ దూలాల్నీ అంటేంతాయి. కొంచెం సేపట్లోనే మంటలు ఉవ్వెత్తుగా ఆఫీసులో అల్లివేపులా లేచాయి. అందోళన కారుల ఆనందానికి అంతులేదు.

దూరాన్నుంచి పోలీసు వ్యాన్‌లు, ఫైర్ ఇంజన్లూ వస్తున్న చప్పుడు వినవచ్చింది. వెంటనే ఆందోళనకారులు ఎక్కడికక్కడ చెల్లా చెదరై పోయారు. పారిపోతున్న జనాన్ని తరుమసాగారు పోలీసులు. నిముషాలమీద, మంటలన్నవే ప్రయత్నాలు చేయసాగారు ఫైర్ సర్వీస్‌వాడు.

మరో అరగంటలో మంటలు అరాయి. మసి అయిపోయిన కాగితాలు, మసిబొగ్గయిన కుర్చీలూ, బల్లలూ వాటిల్లోనుంచి పస్తున్న ఆవిరీ మిగిలాయి. తమ ధర్మం నెరవేర్చే ఫైర్ సర్వీస్ వాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళగానే ఎక్కడివారు అక్కడ సర్దుకున్నారు.

సద్దుమణిగక, వెంకట్రామయ్య, పోలీసుల సహాయంతో తాను కాపాడిన రికార్డుమ వెలికితీసి వ్యాన్‌లోకి ఎక్కించడ సాగాడు. మరి కొంచెం సేపట్లో వారి సహాయంతో, వారి వ్యాన్‌లోనే. అరికార్డులనంతా. నగరంలోవున్న తన ఆఫీసు ప్రధాన కార్యాలయానికి భద్రంగా జేర్చారు. వెంకట్రామయ్య ప్రదర్శించిన సమయస్ఫూర్తికీ, ధైర్యతాయుత ప్రవర్తనకీ, విచివిధ్యహాణకీ అధికారులు ఎంతగానో ప్రశంసించారు.

కొద్ది రోజుల్లో తన డిపార్టుమెంటు ప్రధానాధికారినుంచి వెంకట్రామయ్యకి అభినవి సేవలను ప్రశంసిస్తూ ఉత్తరం వచ్చింది. అతని కాన్ఫిడెన్షియల్ రికార్డులో మంచి ఎంట్రీలు ఎస్తున్నట్లు కూడా అందులో పేర్కొనడం జరిగింది.

ఆ ఉత్తరం చూడగానే వెంకట్రామయ్యకి ఏమగెక్కినంత ఆనందం అయింది. తనవంటి సామాన్యఉద్యోగికి అంతటి పెద్ద అధికారి ప్రత్యేకంగా ప్రశంసిస్తూ ఉత్తరం వ్రాయడమంటే మాటలా! ఏదిది ఏళ్ళు దాటినా తనకి న్యాయంగా రావలసిన ప్రమోషన్ రానే లేదు. ఇప్పుడు ఈ సంఘటనమూలంగా తమ పై అధికారుల దృష్టిలోకి వెళ్ళాడు. తప్పక తనకి ప్రమోషన్ త్వరలోనే వస్తుంది. రాదోయే ప్రమోషన్ గురించి ఊహించుకొంటూ, పట్టరాని ఆనందం పొందసాగాడు.

ఆఫీసు అవగానే, అపుడేమూలమీద ఇంటికివెళ్ళి భార్యచెవిన ఈశుభవార్త చేశాడు. ఆ మాట చెప్పగానే ఆ పిల్లడిలా మురిసిపోయాడు.

"ఓస్... ఇంతేనా... ఎందుకండీ ఈ కాగితం ముక్క...ఇంతకన్నా ఏ వందో రెండొందలో డబ్బుఇస్తే ఎందుకైనా పనికొచ్చేది"అంటూ పెదవి విరిచింది భార్యారత్నం.

"అంతేనే—మీ ఆడబ్బాళ్ళకి డబ్బు తప్ప ఇంకేమీ కనిపించదు. నీకంటికి ఇది కాగితంముక్కే. కాని దాని విలువ నీకేంతెలుసే"అన్నాడువెంకట్రామయ్య ఉత్సాహం సడుకారి పోతుంటే.

"అదంతా నాకు తెలీదు. ఇక తిరిగే ఎనిమిదిమంది పిల్లల్నిచూస్తుంటే నాకు డబ్బుతప్ప ఇంకేమీ కనిపించదు మీకేంతగమహారాజులు.పోయిఆఫీసుకూర్చుంటారు" అంది అమె.

వెంకట్రామయ్య ఇంకేమీమాట్లాడలేదు. పెద్దసంసారంలో చాలనితంతి సమతమవుతున్నారు. ప్రమోషన్ కనుకవస్తే తప్పక జీతంపెరుగుతుంది అప్పుడు చాలా సమస్యలు తీరుతాయి. ఆ ఆశతోటే రోజులు గడపసాగాడు.

[2]

ఓ

జానపదరీతులు - శృంగారగీతులు

నందిని సిధారెడ్డి

ప్రతి జాతి భావాలు, స్వభావాలు, ఆశలు, ఆశయాలు, ఆనందాతిశయాలురసావేశాలు లయ బద్ధంగా ఉప్పొంగిన గానరూపాలే జానపద గేయాలు. ఈ గేయాలు ప్రాంతాల్నిబట్టి, పరిస్థితుల్నిబట్టి ప్రభావితమై పరిణతమై రూపుదిద్దుకుంటాయి.

మెదక్‌జిల్లా సిద్దిపేట ప్రాంతంలో ప్రచారంలోఉన్న కొన్నిజానపద గేయ (వ) రసాలను పరిశీలించడం. ఇవి కేవలం పల్లెల్లో గ్రామీణులు సృష్టించుకున్న శృంగార దృష్టి గేయాలు మాత్రమే.

మాటలోపాటే పాట, పాటలోపాటే ఆట, వెలువడటం మామూలే. ఈ పాటల్లో ప్రధానంగా శృంగారముఖంతో భాసించే జానపదగేయాలను మాత్రమే పరిశీలించటం వ్యాసోద్దేశ్యం.

ఈ ప్రాంతంలో వ్యవసాయానికి మోటబావుల ఎక్కువ. మోటం పారించడానికి "మోట" కొడుతూ ఒక గ్రామికుడు తన కష్టాన్ని మరచిపోవటానికి తన్మయుడై ఈగీతాన్ని పాడుకొంటాడు.

అంత్య ప్రాసలతో ఎల్లెయావలతో ఎంత అందంగా పాడుతూ చూడండి-

కొట్టేది కోడు మోట
పారేది పసుపు తోట
పది మంది నడిచే బాట
ఏడెంతురాల మోట
మోకెట్లు గొట్టవు మామా
ఓ మామ కొమురుమామా
॥కొట్టే॥

నేను లంజెనాట మామ
నేను కొంగనాట మామో
నేమ రండనాట మామో
ఓ మామ కొమురు మామ
॥కొట్టే॥

నీ యింటి ముంగల యాప
నీ యింట్ల ఉన్నది పాప
పావులిత్తే గిర్కలాటనే
ఓ మామ కొమురు మామ
॥కొట్టే॥

పాడేది అతనే (ఆమెకాదు). కానీ— ఆమెకున్న అమర్తున అలుపులేక అతనే "ఆమె" అయిపోయి పాడుకోవటంలో వ్యంగ్యంగా రాపాడుకోవటంలో అతనికానందముంది కాబోలు! అందుకే—అలా పాడుతూ మురిసిపోతాడు! మైమరచిపోతాడు.

మన తెలుగు కావ్యాల్లో (ప్రాచీన) వ్యంగ్యంగా శృంగారాన్నొలికిస్తున్న సందర్భాలు అసంఖ్యాలు. అలాగే— ఈ జానపద గేయాలుకూడా జాతిలో జీర్ణించుకుపోయిన శృంగార రసాన్ని వ్యంగ్యంగా బయల్పడుస్తున్నాయి. ప్రతి పాదం '5 X 6' మాత్రలతో నిర్మితమై సాదీగా, సరదాగా సాగిపోతూ శ్రోతలను అనుభవితలను చేస్తుంది.

మోట పడిపోవాలి. ఎదువు చేర్చడానికి "ఐండ్లె" తొక్కడ (ట్రాక్టర్ల గొడవ దాకా ఎదగలేదీ ప్రాంతం) ఎదువు ఐండి తోలుకుంటూ వెడుతుంటే పైతం "ఆమె" జ్ఞప్తికివచ్చిందేమో. వ్యంగ్యాన్ని, పరిహాసాన్ని పూలలో దారం చేసుకుని పాడుతున్న ఈ పాటకు శృంగార రసమే వెన్నెముక.

1. అత్తగొట్టె—మామగొట్టె
మోట కాడ—మొగుడూ గొట్టె
బాయి కాడ—బావ గొట్టెనూ
ఓ రందగిరి రంగయ్య మామా
బాయికాడ బావా గొట్టెనూ
॥అత్త॥

2. గురిగి మీద గూగీపెట్టి
గుండ్ల గూడెం నేనూ వోతే
గుండ్ల గూడెం గుత్తెదాడుమా
ఓ సందగిరి రంగయ్య మామా
గురిగి దించి మెడుగూ పొట్టెనూ
॥అత్త॥

. కడుప మీదా—కడుదా బెట్టి
కాకినాడకు—నేనూ వోతే
కాకినాడా—కాపూ కొడుకూ
ఓ సందగిరి రంగయ్య మామా
కడుప దించి కన్నుగొట్టెనూ
॥అత్త॥

. బొట్ల బొట్ల నీరేట్టి
బోనగిరికి నేనూ వోతే
బోనగిరి దోయ కొడుకూ
ఓ సందగిరి రంగయ్య మామా
బొట్ల నీరా నిసుగా గొట్టెనూ
॥అత్త॥

ఇది త్రిశ్ర గతిలో నడుస్తున్న ఏలపాట. ఒక పాదానికి మరొక పాదానికి సంతెనలాగా "సందగిరి రంగయ్య మామా" అనే మాట పునరుక్తమవుతుంది. అందుకే—దీన్ని ఏలపదం, ఏలపాట అని అంటారు.

గుత్తెదార్ల గుట్టు సరసాన్ని, కావు కొడుకుల కొంటె సరసాన్ని స్పష్టంగా కనుల కట్టినట్లనిపిస్తుంది గీతం వింటున్నప్పుడు.

కడుప దించి కన్నుగొట్టటం, గురిగి దించి మెడగుపట్టటం, బొట్టునీర నిసుగ గొట్టటం సమాజవాత్రలకు రూపకల్పన.

అతడు తన సరసాన్ని ఆమెకు పాటలోనైనా విన్పించి, వ్యంగ్యంగా తన కోర్కెలను చెప్పుకుంటాడు. బాధను విప్పుకొంటాడు, ఆమె కరుణిస్తుందేమోనని.

కందినేస్స కెయ్యిబోంగ
కంది నీర చల్లినాడు
తొన్నసేస్స కెయ్యిబోంగ
తొన్న నీర చల్లినాడు
॥కంది॥

వారినేస్స కెయ్యిబోంగ
వారి నీర జల్లినాడు
మక్కసేస్స కెయ్యిబోంగ
మక్క నీర జల్లినాడు
చల్లినోడు చల్లినాడు
యమపోలీ జల్లినాడు
॥కంది॥

అని ఆమె సూచించి రామగుండంజాతర రమ్మన్నాడు, ఆమె ఆవాలుగా ఏమంటుందో ఊహించి పాడితే, ఆమె తన

కోర్కెలు కొనసుందానో జాతరకు వస్తుందనిగంపెడాశ తనకి.

త్రిశ్ర గతిలో మొదలై సాగి సాగి మిశ్రగతిలోకి మారుతుంది.

ఈడికిరవయ్యామడా
రామగుండం జాతరా
నాకు పైకట్లేవయో నేనురానుజాతరా
నాకు మట్టెల్లేవయో నేనురానుజాతరా
నాకు గాజుల్లేవయో నేనురానుజాతరా
నాకు నీరెల్లేవయో నేనురాను జాతరా
॥ఈడి॥

జాతరకు వెళ్లేటప్పుడు కొత్తబట్టలు అన్ని అలంకారాలూ ధరించడం ఎల్లీయల పద్ధతి. అవిలేకపోతే జాతర్లో అసందం కరువైపోతుందను కోవడం. అందుకే—జాతరకు రానని తన అభిప్రాయంగా సమాధానమిస్తుందనితెలుసు అది తనకు నచ్చదుమరి. మనసులు ముఖ్యం అనుకునే వాడతను. అయినా- ఇంకొక పట్టానికి సాగితే—

ఆమెకు "సగలూ-అవీ" లేవడానికి బాలా కష్టపడ్డాడతను. ఎన్నో చిక్కుల్లో చిక్కుకున్నాడు అవన్నీ జూచిన ఆమె మనసు కరిగిపోయింది. హృదయం లోంచి మాటలుప్పొంగి పాటలైనాయి. సరసంతో ఆనందపడుద్దామని. పరిహాస చలోక్తులు విసర్తోంది లాలనాన్వితంగా అదే ఎగతాళి కూడా—

నమ్మొయిలోయి నాయిబోరా
విన్నేమన్నన్నా—నమ్మొయి
లోయి నాయిబోరా!
॥నమ్మొ॥

కమ్మలు దెమ్మన్నగాని
కంపల పడుమన్నా
నమ్మొయిలోయి నాయిబోరా!
మట్టెలు దెమ్మన్నగాని
మడుగుల పడుమన్నా
నమ్మొయిలోయి నాయిబోరా!
॥నమ్మొ॥

గాజులు దెమ్మన్నగాని
గంగల పడుమన్నా
నమ్మొయిలోయి నాయిబోరా!
నీరెలు దెమ్మన్నగాని
నిక్కుల పడుమన్నా
నమ్మొయిలోయి నాయిబోరా!
వొడ్డాలం దెమ్మన్నగాని
వొంపుల పడుమన్నా
నమ్మొయిలోయి నాయిబోరా!
॥నమ్మొ॥

ఇందులోసాంఘిక ప్రాయాలంకారంస్పష్టం. పేదకూలి "కమ్మలు" లేవటానికి ప్రయత్నిస్తే కంప తగులుకోటం సాధ్యం. కంప ఖరీదానికి ప్రతీక. అదిచూచి ఆమె అతన్ని కవ్వించటం జానపదుల సరసరీతుల్లో ఒకభాగం. నీరెలు లేవాలనుకుంటే నిక్కుడాలు తన్నవుచుమరి. అట్లే అన్నివిషయాలు సాధ్యప్రాయాలే కూలిరైతు వరంగా అన్వయిస్తే. 4 X 8 మాత్రలతో సాగుతూ ఏలపదంగా భాసించే ఈ

జాలి అతన్నిది.

ఈపాట పరిశీలించండి. వల్లె జేసి జాన్నమురవిస్తున్న ఒంటరి వృద్ధురాలి మనస్థితి ఇది. తన మొగుడు (మువలి) తనిపోయాక తనొంటరిగా మిగిలిపోయింది. ముందరాలైన ఆ ముసలమ్మ జానాలను జానపదులు ఎంత గమ్మత్తుగా పాడుతున్నారో చూడండి.

ముక్కుకు ముక్కెర లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా
చెవులకు గింటీలు లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా
కాళ్ళకు కడియాలు లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా
నడుముకు వొడ్డాలం లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా
వేళులకు గాజుల్లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా
ముక్కుకు ముక్కెర లేకుండెనా
నా ముసలోడుండంగ గిట్లుంటినా!

నూటిగా, సుందరంగా ఆమె మానసిక భావాల్ని వడగట్టితే రూపుగట్టిన గేయమిది. "4 X 4 X 7" మాత్రలతో దమక్కారంగా ఉంటుంటీపాట. స్వభావ చిత్రణలో జానపదులేమాత్రంతీసిపోరు- ఒక ప్రత్యేక శైలి వారిది.

తరువాత—

అతను కృష్ణుడౌతాడు. అతనే గొల్లభామౌతాడు. ప్రశ్న తనదే, ఆవాలు ఇనదే. కాని—మనకు సంభాషణ సహజంగా జరుగుతున్నట్లే అనుభూతి కలుగుతుంది.

చట్టూ నీలబడి గుండ్రంగా ఒక వృత్తంలా తిరుగుతూ కొందరు జానపదులు జాళవద్దంగా కోలలేస్తుంటే అందులో నాయకుడైన అతను పదం చెబుతాడు. మిగతా అందరు పునశ్చరణచేస్తూ గంతుల్తో నట్టూ తిరుగుతారు. ఇది ఒక మనోహర దృశ్యం. ఈ పద్ధతినే 'కోలాటం' అంటారు.

కృష్ణుడు (అతను) గొల్లభామల (ఆతనే) సంభాషణ గేయాన్ని పల్లీయమైన పాటలా సుమధురంగా కోలాటంలో విన్పిస్తాడిక్కడ.

1. నీల్లకు వాయ్యేటి ఓసీలవేణట్టు
నిలుసుండవే గొల్లభామా!
ఏ కారణ వత్తినే లేమా
॥నీల్ల॥

2. నిలుసుండు మనినన్ను నేర్పుతో
నడిగేవు
సీకేమి పని గలిగినోయి కిట్టు!
సీకేమి పని గలిగినోయి కిట్టు
॥నిలు॥

3. పనియేమొ కని నన్ను పాటించి
యడిగేవు
పని నీకు దెలియాదె భామా
ఇంత పనికానా ముద్దు లేమా
॥పని॥

4. తెలిసింది గని నాకు తెల్పి
యేమిచ్చేవు

తేటగా దెల్పి రాదోయి కిట్టు!
నిజముగా దెల్పిరాదోయి కిట్టు!
॥తెలి॥

5. మచ్చు జూసి నేనూ మాలుకూ
దరపెడుదు
మచ్చువన్న జూపావే భామా!
ఇంత మరుగెందుకే ముద్దు లేమా
॥మచ్చు॥

6. పెండ్లి జేసుకున్న పెనిమిటి
నామొగుడు
పేరన్న పెట్ట లేదోయి కిట్టు!
దారన్న జూపలేదోయి కిట్టు!
॥పెండ్లి॥

7. కొబ్బారి కుడుకాని కొరికి
తీపిసెంప

కోనమూ జెయ్యాకె రామా
ఇంత జానమూ జెయ్యాకె లేమా
॥కొబ్బ॥

"కిట్టు" యని జానపద యాసలో ఉచ్చరిస్తూ పాడటంలో చాలా ఆకర్షణవుంది. ఖండ గతిలో 5 X 5 మాత్రల్తో సాగుతుంది గీతి. కృష్ణుని గడుసుదనం గోపస్త్రీ వైవాహిక ధర్మం ఎంత అద్భుతంగా అనుభూతంగాచిత్రింపబడినాయో మనకిట్టే అవగత మవుతుంది. భావ చిత్రాలతో పాటు చిత్రమైన భావాలు కూడా దొరలటం జరిగింది. ఈపాటలో లాక్షణికులు పేర్కొన్న అలంకారాలు కూడా బలుకుతుంటాయి. మన హృదయాలతో పలుకుతుంటాయి. అవైనా అనాయాచితంగా, సమయోచితంగా.

పని తెలియక పోవటానికి 'పని' తనాన్ని ఉపమిస్తాడు. 'మచ్చు' జూపి 'మాటకు' దరపెట్టడం లోకసహజం. అదే చిత్రించి ఔచిత్యాన్ని ప్రదర్శించారు.

చివర్లో—

"కొబ్బారికుడకని కొరికితి పీసెంప" అంటారు. చెంప ఉపమేయం. కొబ్బరి కుడక ఉపమానం. రెంటికీ సామ్యం కుదిర్చారు. అంతేకాదు—'కొబ్బరి' కుడకను కొరకడం లోకంలోవుంది. 'అప్లే సెంప' అనటం, "కొబ్బరి కుడకంత మధురంగా వుంటుంది పీసెంప" అనికూడా అర్థంచెప్పుకోవచ్చు. 'కుడక కేవలం కొరకటానికే'—చెంపకూడా... అంతే! అందుకే—నేనూ భ్రమించి 'కొరికాను' అనీ అనుకోవచ్చును. భ్రాంతి మదాలంకారం ప్రస్ఫుటమవుతుంది. ఇవన్నీ జానపదులు కావాలని వాడరు; రావాలని వచ్చినవే.

విఖ్యాత రచయిత గ్రిమ్ అభిప్రాయపడినట్లు "ఒక జానపద గేయంకాని, సంగీతంకాని దానంతటదే రూపుదిద్దుకుంటుంది" అని ఈ కోలాట పాట వలన తేటపడుతుంది.

జానపద గీతులు నిరాడంబర నిర్మితాలు. అందుకే—అవిఅంత సహజంగా సజీవంగా అనుభూతీయంగా ఆకర్షణీయంగా మనల నలరిస్తాయి, అందులో శృంగార గీతులు మరీను.

ఇవి వాళ్ళ అలసటనుతీర్చి వాళ్ళకు ఆనందం ప్రసాదించటంకోసం మాత్రమేకాదు. వీటి లక్షణం విశిష్టమైంది. అంతర్భూతంగా అనుహ్యంగా వింటున్న మనల నందరినీ అలపటనుంచి ఆనందంలో ముంచెత్తుతాయి!

చరిత్ర చక్రాలు

పత్రికలంటె
కావు పత్రికుత్వ పత్రికలు
"మా నాన్నగారె మంచి
వార"నడానికి;

పత్రికలంటె
కావు, వడకగదిలోని దిండ్లు
కమ్మని కలల్లో తేల్చడానికి;
పత్రికలంటె
కావు చట్టానికి చుట్టాలు
అత్రమమైన తీర్పుల పైతం
క్రమమైన తీర్పులనడానికి;

పత్రికలంటె
అసలాసిసలైన పత్రికాపత్రికి
విధులు.

పత్రికలేం కావాలో
పత్రికలు యేం చేయాలో
చెప్పేవి, చేయించేవి,
పత్రికలె!

పత్రికలంటె
చరిత్రకు చక్రాలు.
ఇవి యెటు తదిలితే
చరిత్ర అటు తడులతుంది;
పత్రికలే చరిత్రకు పుటలు
ఇవి యేమి చిత్రిస్తే
అదే చరిత్రఔతుంది;
మహాభారతానికి శ్రీకృష్ణుడెంతో
నవభారతానికి పత్రికలంత;
విప్లవం రావాలన్నా.....
అధికారం మారాలన్నా...
చైతన్యరథం తడలాలన్నా...
పత్రికలదే ప్రథమ భారం.

—కుంబగళ్ళ బిత్తుపతి

పుస్తక పరిచయం

బ్యాంక్‌దోపిడి జరిపినవారు? నేరస్థులెవరు?

గ్రంథకర్త: జి. సి. కొండయ్య
పోలీ డిస్ట్రిబ్యూటర్స్ నవయుగ వర్క్సే
మన్స్-నెల్లూరు. మూల్యం రు. 2-00

ఈ పుస్తకం 1975 ఏప్రిల్‌లో ప్రచురితమైంది. జూన్ 24 అర్ధరాత్రి అత్యవసరపరిస్థితి ఏర్పడగానే- గ్రంథకర్తను అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచారు. ఈ పుస్తకాన్ని నిషేధించి ప్రతులను జప్తుచేయడం జరిగింది.

ఢిల్లీ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి అరవై లక్షలు అపహరణ వృత్తాంతం- నగర్వాలాకు శిక్షపడటం- నిమ్మట అతడు శిక్షఅనుభవిస్తూ మరణించటం పార్లమెంటులో పత్రికలలో జరిగిన తర్జన భర్జనలు- అన్నీ గుడిగ్రుచ్చి పేరులుమార్చి తూరచయిత ఈపుస్తకం వ్రాశారు. చదువరుల హృదయాలకు హత్తుకునేటట్లుగా కథచెప్పగల అసాధారణప్రజ్ఞ రచయిత శ్రీ జి.సి.కొండయ్యగారిలో పుష్కలంగా కనిపిస్తోంది.

"కేవలం కల్పనా కథలు కృత్రిమరత్నాలు" అన్నాడు రామరాజభూషణుడు. 'సత్యం కల్పనా కథకంటె అద్భుతతరం' అని ఒక ఆంగ్లసుభాషితం ఉన్నది. ప్రాచీన గ్రీకుతత్వవేదాంతి అరిస్టోఫెన్సు, ' ఏ అసత్యమైనా బాలరిష్టం దాటి బ్రతుకలేదు.' అన్నారు. నగర్వాలా కేసులో ఇంకాసత్యంపూర్తిగా బయటపడలేదు. భారత ప్రభుత్వంవారు ఏర్పరచిన దర్యాప్తు సంఘం పూర్తి సత్యాన్ని అవిష్కరించగలదని ప్రజలు ఆశిస్తున్నారు. 'సత్యమేవ జయతే!' అని ఉపనిషద్ వాక్యం మన భారత దేశ ప్రభుత్వ లాంఛనంలోని మకుటం

శ్రీ జి. సి. కొండయ్యగారు వ్రాసిన ఈ పుస్తకం ద్వితీయ ముద్రణ ఇది. నగర్వాలా దర్యాప్తు సంఘం నివేదిక వెలువడిన తరువాత. అవసరమైన చేర్పులు కూర్పులు మార్పులుచేసి తృతీయముద్రణ వెలువడగలదనిఆశించవచ్చు. తృతీయ ముద్రణలో అసలు పేరులే ఉండటంమంచిది. నగర్వాలా ఎక్కిన వాదించిన యువకలాయరు పాత్ర వంటిది- పీ కల్పిత నవలలోకూడా కనిపించదు. అతని చరిత్ర చదువుతుంటే వొళ్ళు జలదరిస్తుంది. ఆంధ్ర వాఙ్మయంలో శ్రీ జి.సి. కొండయ్యగారిపేరు "అనర ఎమిలాజోలో" క్రింద నిలుపవచ్చు.

[డాక్టరు సండూరి]

మందారమాల

(కవితా సంపుటి)

రచన: శ్రీ వి. అచ్యుతరాజు. ప్రచురణ: ఆనంద వర్ధన ప్రచురణలు, 4-8-480 గౌరిగూడ. రామముందిరం దిల్సుఖ్‌నగర్, హైదరాబాద్-500012. పేజీలు :8; వెల: 3 రూపాయలు.

శ్రీ అచ్యుతరాజుగారు అప్పుడప్పుడూ అక్కడిక్కడా వ్రాసిన పద్యాలను, గేయాలను మందారమాలగా గుదిగుచ్చారు. ఈ కవితా సంపుటిలో గల 24 శీర్షికలలో కొన్ని గోలకొండ, మేధావి, సారణి, ప్రతిభ మొదలగు పత్రికలలో ప్రచురితమయ్యాయి. కొన్ని ఆకాశవాణి ద్వారా ప్రసారితం ఈ సంపుటికి ముందుమాట వ్రాసిన వారందరూ 'రంగధిలింగ, శ్రీకృష్ణ క్రింద వచ్చిన పద్యాలలో తెలుగు పలుకుబడి పదును దీర్చుకున్నదని. ఈ రచయిత కవితలు రాత గుండెలను సైతం కరగించి వేయగలవని, ఈయన శైలి ఉదాత్తమని పేర్కొన్నారు.

అయితే ఈ సంపుటిని పరిశీలిస్తే ఇవేమీ కన్పించవు. రచయిత ముఖ్యంగా తన సాహితీ మిత్రులను, రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కాబోలు అసూర్యంపశ్యులను, రాజకీయ నాయకులను శ్లాఘించడానికే సగం పుస్తకం నిండిపోయింది. అందువల్ల ఈ సంపుటిలో 'కవిత్వాన్ని' గురించి వెతకడం అప్రస్తుతమనిపిస్తుంది.

'గణతంత్ర దినం' గీతంలో 20 అంశాల ఆర్థిక పథకాన్ని, ఇందిరా ప్రియదర్శిని పలువిధాల ఆకాశానికెత్తేస్తూ 'ఇందువల్లి దేశానికె కలిగే మనిత' అని అత్యవందనకు పాల్పడ్డారు. 'కుటుంబ సందేశం' అన్న కవితలో ఇద్దరిని లేక ముగ్గురిని మించి కనకండి అని చెబుతూ, కుటుంబ నియంత్రణ సాధనాల వలన నైతిక విలువలు దిగజారిపోతున్నాయని హెచ్చరిస్తూ— 'విరోధులెప్పుడూ మనలో విరోధాలు పెంచరాదు, 'కావ'వతులు నైవ్వర విహారోపయుతులు కాకూడదుస్మా' అంటూ తమ పాప భీతిని వ్యక్తం చేశారు.

పుత్రుని వియోగం కరిగించలేక దుఃఖాతిశయంతో వ్రాసిన 'కడుపుశోం' కవితా ఖండికలో కొంత కరుణరసం చిప్పిల్లినా మిగతా శీర్షికలన్నీ అతి సామాన్యంగా ఎలాంటి కవితా వైశిష్ట్యం లేక రస విహీనంగా వున్నాయి.

పద్యం పలికినా, గేయం గలికినా ఒక అర్థం ప్రయోజనం ఉండేవిధంగా రాయాలి. ఏది పాఠాల బాట నడవాలి. వ్రాసిన ప్రతిదానిని గుడిగుచ్చి పుస్తక రూపంలో, వారలోకంద్రికి పనిరతంపల్ల సార్థకతా ఉండదు; రచయిత కృషీ వృథా అవుతుంది. రచయిత శ్రీ అచ్యుతరాజాగారు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు గనుక వారిని, వీరిని భక్తిగా ప్రేరేపించేందుకు సాంఘిక చైతన్య స్థాయిని పెంచి కృషిలో తనవంతు కర్తవ్యం నెరవేర్చడం శ్రేయస్కరం. వాణిజ్యం కాదు. లేదు కవిత్వమంటే ఇదే అని సిద్ధాంతం చేసుకుని గిరిగీసుకున్నట్లయితే ఇటువంటి కవితా సంపుటాలను గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు.

ధర్మ దేవతలు

(II వ పేజీ తరువాయి)

యస్సీ చిమ్మంటే ఏలావస్తుంది"అంటూ ముందుకు సాగారు.

వెంకట్రామయ్య వంక కొరకొరా చూస్తూ అధికార బృందం మంత్రిగారి వెంట వెళ్ళిపోయింది.

[3]

కొద్దిరోజులు గడిచిపోయాయి. ఆ రోజు మండల కార్యాలయంలో అధికారులు సమావేశమయ్యారు. డిపార్టుమెంటులో అసమర్థులను, నిజాయితీలేని వారిని ఏరివేసే కార్యక్రమం అనాటి చర్చనీయాంశం. ఏళ్ళై సంవత్సరాలు దాటిన ప్రతి ఉద్యోగి కాన్ఫిడెన్షియల్ రికార్డుపై వారు పరిశీలిస్తున్నారు.

వెంకట్రామయ్య కేసు వచ్చింది.

"ఇతని విషయంలో చెడురిమార్కులు ఏమీ లేవండీ" అన్నాడు ఒకఅధికారి. రిపోర్టును చూస్తూ.

"కష్టించి పనిచేసేవాడు. నిజాయతీ పరుడు అని వ్రాసిఉంది సి. ఆర్. టి" అన్నాడు మరో అధికారి.

"కాని ఇతన్నే కాదండీ మెచ్చిన మంత్రిగారు చిరాకు పడింది" అన్నాడు మండల ప్రధానాధికారి.

"అవునవును...ఇతన్నే...ఇటువంటి వాళ్ళని ఏరివేయాలని కూడా అన్నారు" ఒక డైరెక్టరుగారు.

"అల్లాంటప్పుడు. మూడు నెలల నోటీసు ఇచ్చి పంపించి వేయవలసిందే" అన్నాడు ప్రధానాధికారి.

"ఇతను క్రిందటేడు అంబోతసరోజుల్లో ప్రాణాలకి తెగించి ఆఫీసు రికార్డును కాపాడాడండీ. అందుకుమనం ఇచ్చిన సర్టిఫికేట్ ఇందులో ఉంది" అని జ్ఞాపకం చేశాడు మరో డైరెక్టరుగారు.

"అదంతా పాతమాట. అయనచేసిన దానికిమనం మెచ్చుకున్నాం. సర్టిఫికెట్ ఇచ్చాం. మంత్రిగారు అన్నతర్వాత తీయకుండా ఎల్లా ఉంటాం!" అన్నారు ప్రధానాధికారి.

"మంత్రిగారు ఇల్లాంటివాళ్ళు ఉండకూడదని సూచించారేకాని ఈయన్ని తీసేయమని అనలేదుకదా!" అన్నాడు మండల అభివృద్ధి అధికారి.

"ఇదే సరైన సమాధానం" అంటూ అందరూ లేచారు.

వెంకట్రామయ్య కేసు పెండింగ్‌లో పడింది. ఇదంతా ఆ రోజు సాయంత్రం ఆఫీసులో తెలిసింది. ఆఫీసు సిబ్బంది ఆనందం పట్టలేకపోయింది. ఆఫీసు ప్రాంగణంలో సాంఘిక చైతన్య స్థాయిని బాగా కృషిలో తనవంతు కర్తవ్యం నెరవేర్చడం శ్రేయస్కరం. వాణిజ్యం కాదు. లేదు కవిత్వమంటే ఇదే అని సిద్ధాంతం చేసుకుని గిరిగీసుకున్నట్లయితే ఇటువంటి కవితా సంపుటాలను గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు.

(4)

అరోజు వెంకట్రామయ్యకి, డిపార్టుమెంటు కవరులో రిజిష్టరు ఉత్తరం వచ్చింది. ఎదురు చూస్తున్న ప్రమోషన్ వచ్చిందేమోనన్న ఆశతో ముఖం దాటంత చేసుకొని తెలియని భయంతో గుండె దడదడ లాడుతుంటే, వణికే చేతులతో కవరుని తెరిచాడు. అందులో తనకి వచ్చిన మూడు నెలల నోటీసు చూసి మ్రాన్పడిపోయాడు. తర్వాత తేరుకొని నెత్తినోరు కొట్టుకుని ఏడవసాగాడు. కొంతసేపటికి ఏడుపు తగ్గింది. అర్ధంలేని ప్రలాపాలు నోటి వెంట రాసాగాయి

"ప్రమోషన్ వచ్చింది. రికార్డంతా భద్రంగా దాచామనా రాకేం చేసుంది. మూడు నెలలకి ఇంత పెద్ద ప్రమోషన్ వస్తుంది. అంటూ ఏమిటేమిటో మాట్లాడడం-అంతలో ఏడవడం-అట్టు పీకొచ్చేదీం-బట్టలు చింపుకోవడం మొదలు పెట్టాడు.

నలుగురూ అతన్ని పాయంవట్టి ఇంటికి తీస్కెళ్ళారు.

అక్కడి నుంచి రెండుమూడురోజుల్లోనే అతన్ని పిచ్చాసుపత్రికి పంపించారు.

ఆ ఆఫీసులో వెంకట్రామయ్య వంటి అసమర్థుడు మరో మూడు నెలలు ఉద్యోగంచేసి, ఆఫీసు సైప్రయోజన్యాన్ని దిగజార్చే అవసరం అవకాశం లేకపోయాయి.

వెంకట్రామయ్య రక్షించిన రికార్డు తనకేమీ-అట్టనట్లు మూలనే-ఉండిపోయింది.

తెలుబండి ఎంచక్కా ఎక్కుదాం



ప్రతి పాప నోట్లోనూ
పార్లే గ్లూకో
మజా రుచితో...
ఎంతో శక్తితో

పాలు, గోధుమలు, పంచదార, గ్లూకోజ్‌లలోని శక్తినిచ్చే తత్వం గల పోషక పదార్థాలతో నిండి వున్నాయి పార్లే గ్లూకో బిస్కట్లు.

పార్లే గ్లూకో—భారత దేశంలో అత్యధికంగా అమ్మబడే బిస్కట్ పార్లే సెంటెన్ అనుమతి విశేష

overseas/ఆంగ్ల/PP-11